www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 25 జులై 2025

5

అన్నమయ్య

పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం

ప్రజాశక్తి-వాల్మీకిపురం: ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంచడానికి, అవినీతిని నియంత్రించడానికి తీసుకొచ్చిన చట్టమే సమాచార హక్కు చట్టమని వ్యవసాయ శాఖ అధికారి మురళి అన్నారు. గురు వారం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో పాశుపతాస్త్రం వంటిదన్నారు. ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకుంటే ప్రజలు పలు ప్రయోజనాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రజలు అడిగిన ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాల యొక్క సమాచారం సకాలంలో అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎడిఎ నాగప్రసాద్, ఉద్యానశాఖ అధికారి ఈశ్వర ప్రసాద్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న ఎఒ మురళి

ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలి

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

ప్రజాశక్తి-రాయచోటి

ప్రజలందరూ సంతృప్తి చెందేలా అధికారులు, సిబ్బంది సేవలందించాలని, మార్గదర్శులను, బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం అమరావతిలోని సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ పేదరికం లేని సమాజం, పి4 కార్యక్రమం, ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుండి అభిప్రాయాల సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ చామకూరి శ్రీధర్, జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మార్గదర్శి బంగారు కుటుంబాలను మ్యాప్ చేసే ప్రక్రియను వేగవంతం చేసి ఆగస్టు 15 కల్లా పూర్తయ్యేలా చూడాలన్నారు. వర్షాకాలంలో డెంగీ, మలేరియా వంటి వ్యాధుల వ్యాప్తి లేకుండా చూడాలని, ప్రజల నుండి అభిప్రాయాలను సేకరించిన వాటిపై సమీక్షిస్తూ ఇసుక లభ్యత, విద్యుత్ అన్నివేళలా అందించడం, విద్యుత్ లోఓల్టేజ్ సమస్యలు లేకపోవడం, వంటి అంశాలలో ప్రజలందరూ సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ చామకూరి శ్రీధర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలు మేరకు సంబంధిత శాఖల వారు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

పిఎస్‌కు క్యూ కడుతున్న 'ఆరా' బాధితులు

పోలీసుస్టేషన్ వద్ద ఆరా యాప్ బాధితులు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆరా యాప్ ద్వారా డబ్బులు సంపాదించవచ్చని ఆకర్షితులై అందులో పెట్టుబడి పెట్టిన బాధితులు మోసపోవడంతో పోలీసుస్టేషన్‌కు క్యూ కడుతున్నారు. బాధితుల గురువారం పోలీసుస్టేషన్ వద్ద ఆరా యాప్ వివరాలను వెల్లడించారు. మదనపల్లె దిగువకురువంకకు చెందిన మోహన్‌బాబు అనే వ్యక్తి ఆరా యాప్‌లో పెట్టుబడి పెట్టి, అందులో వచ్చే వీడియోలు వీక్షించడం ద్వారా రోజు డబ్బులు సంపాదించ వచ్చునని విస్తృతంగా ప్రచారం చేశాడు. తాను కూడా అందులో పెట్టుబడి పెట్టి రూ.లక్షల్లో సంపాదించానని నమ్మబలికాడు. ఆకర్షణీయమైన బహుమతులు కారు, లాప్‌టాప్, సెల్‌ఫోన్ తదితర బహుమతులు పొందవచ్చునని ప్రజలకు నమ్మబలికాడు. ఆకర్షితులైన పలువురు ప్రజలు ఆరా యాప్‌లో పెట్టుబడులు పెట్టారు. మొదట్లో కొంత మొత్తం వచ్చినట్లు, ఆరా యాప్ అకౌంట్‌కు జమైనట్లు చూపించారు. వాటిని డ్రా చేసుకోవడానికి వీలుపడలేదు. మన అకౌంట్‌లో డబ్బు ఉందికదా.. ఎప్పుడైనా డ్రా చేసుకోవచ్చు లేనని ఆరా యాప్‌ను యధావిధిగా కొనసాగించారు. రెండు వారాలుగా ఆరా యాప్ కనుమరుగవ్వడం గమనించి మోసపోయామని పోలీసు స్టేషన్ క్యూ కడుతున్నారు. యాప్‌లో వచ్చే నగదు తీసుకునేందుకు తమ అకౌంట్ డిటైల్స్, పాన్‌కార్డు, ఆదార్ కార్డు ఇవ్వడంతో పాటు లింక్ చేశామని వాపోతున్నారు. ఆరా యాప్‌తో మోసపోవడమే కాకుండా సైబర్ క్రైమ్ బారిన పడుతామేమోనని ఆందోళన చెందుతున్నారు. బాధితుల వివరాలు తీసుకుంటున్న పోలీసులు ఇలాంటి నకిలీ యాప్‌లు, ప్రచారాలను నమ్మి మోసపోవద్దని బాధితులకు, ప్రజలకు తెలుపుతున్నారు.

'వెలుగు'కు ప్రతిష్టాత్మక సేవా ధార్మిక్ అవార్డు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని అమ్మచెరువుమిట్టలో ఉన్న వెలుగు సంస్థకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించిందని వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ప్రతిష్టాత్మక 19వ సేవా ధార్మిక్ అవార్డును హైదరాబాద్‌కు చెందిన లతారాజా ఫౌండేషన్ ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా నాలుగు ప్రముఖ స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డు ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ నెల 26వ తేదీ వరంగల్‌లోని కాళోజీ కళాక్షేత్రం ఆడిటోరియంలో అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహిస్తారని చెప్పారు. 1997లో స్థాపించిన వెలుగు సంస్థ దివ్యాంగులకు, వృద్ధులకు సేవలందించడంలో అగ్రగామిగా నిలుస్తోందన్నారు. 145 మందికిపైగా మానసిక, శారీరక, శ్రావణ దోషాలున్న వ్యక్తులకు హోమ్ సర్వీస్ అందించడమే కాకుండా, 60 ఏళ్ల పైబడిన వృద్ధులకు ప్రత్యేక వృద్ధాశ్రమాన్ని నడుపుతోందని పేర్కొన్నారు. విద్య, వృత్తి శిక్షణ, వైద్య సహాయం, దినచర్యా సంరక్షణ, రెక్రియేషనల్ యాక్టివిటీస్, స్కాలర్‌షిప్‌లు, ఫుడ్, డ్రెస్సింగ్, మెడికల్ అవుట్ రీచ్ వంటి అనేక సేవలను ఉచితంగా అందిస్తోందని చెప్పారు. సేవా ధార్మిక్ అవార్డు గెలుచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అవార్డుకు ఎంపికైన ప్రతి సంస్థకు రూ.లక్ష నగదు, శిలాఫలకం, ధ్రువీకరణ పత్రం, సర్ప్రైజ్ గిఫ్ట్ లభిస్తుందన్నారు. వెలుగు సంస్థ సేవలపై రూపొందించిన ప్రత్యేక వీడియోను కూడా కార్యక్రమంలో ప్రదర్శించనున్నారని పేర్కొన్నారు. ఈ అవార్డు వేడుకకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక యువత పాల్గొననున్నారని తెలిపారు. ఇది కేవలం మాకు లభించిన గౌరవం కాదని, ఇది మదనపల్లె ప్రజల సేవా ప్రయాణానికి లభించిన గుర్తింపన్నారు. ఈ అవార్డుతో తాము మరింత సేవా విస్తరణతో ముందుకు సాగుతామని తెలిపారు. తమ సంస్థకు అవార్డు రావడానికి సహాయ, సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

వెలుగు సంస్థ పిల్లలతో ఉదయ్ మోహన్‌రెడ్డి

సుపరిపాలన చంద్రబాబుతోనే సాధ్యం : 'చమర్తి'

ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

సుపరిపాలన సిఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. గురు వారం రాజంపేట పట్టణంలోని ఎనిమిదవ వార్డులో పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి ప్రజలను పరామర్శించి సుపరిపాలన కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి పరిపాలనలో సంక్షేమ పథకాల అమలులో వివక్షతను ఎదుర్కొన్నామని, కానీ ఇప్పుడు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాలు ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులందరికీ అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు సతీష్‌రాజు, రాజంపేట టౌన్ క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణచౌదరి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం నాయుడు, సురేంద్ర, ఆనంద్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** కూటమి పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. పొన్నీటిపాళ్యం గ్రామ పంచాయతీ, రామిరెడ్డిగారిపల్లి లో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుని తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటిని త్వరిత గతిన పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు జెసిబి వేణు, బీదం గురునాథ్ యాదవ్, చెంద్రాయుడు,జంగాల వెంకటరమణ, రైస్ మిల్ శశి, జెసిబి మధు పాల్గొన్నారు. **వీరబల్లి :** మండలంలోని మట్లి పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చమర్తి జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. ఇంటింటి కి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, మట్లీ సర్పంచ్ నాగార్జునచారి, టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బొప్పాయికి గిట్టుబాటు ధర కల్పించాలి

- రోడ్డుపై బైటాయించి రైతుల నిరసన

ప్రజాశక్తి-చిట్వేలి

బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని మండలంలోని రైతులు రోడ్డెక్కారు. గురువారం చిట్వేలి-రైల్వేకోడూరు ప్రధాన రహదారిపై బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. రహదారిపై రైతులు నిరసన తెలపడంతో సుమారు రెండు గంటల పాటు రాకపోకలను నిలిచిపోయాయి. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దళారులు కుమ్మక్కై ధరలు తగ్గించి రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం బొప్పాయి ధర టన్ను రూ.18వేలు ఉందని పేర్కొన్నారు. అది కాస్త రూ.14 వేలకు రాగా ఇప్పుడు రూ.10 వేలకు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు గిట్టుబాటు ధర టన్నుకు రూ.16 వేలు ఇచ్చే వరకూ ధర్నా నిర్వహిస్తామని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు ఎం.విశ్వనాథరెడ్డి, చెంజి సుబ్రమణ్యం, తుంగ శివకృష్ణ, గుండాలరెడ్డి, గిరిబాబు రాజు, రవి రాజు, నారాయణ, శివరామిరెడ్డి, చిన్నరెడ్డి, నాని, కోటయ్య, బొప్పాయి రైతులు పాల్గొన్నారు.

రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న రైతులు

స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి

- వామపక్ష నాయకుల డిమాండ్

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

కూటమి ప్రభుత్వం వస్తే ఎటువంటి విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అధికారం వచ్చిన నాటి నుండి నేటి వరకు నాలుగు సార్లు ఛార్జీలు పెంచారని, స్మార్ట్ మీటర్లు పగలకొట్టండన్న టిడిపి నాయకులు నేడు అదే స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వాటిని వెంటనే రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేలి రవికుమార్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలతో పాటు కూటమి ప్రభుత్వం వ్యతిరేకించిన స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణం కూటమి ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పగలకొట్టండని చెప్పి నేడు స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు పచ్చజెండా ఊపడం ఏమిటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ ఛార్జీలను పెంచి ప్రజలపై రూ.15,480 కోట్ల విద్యుత్ భారాన్ని వేశారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయమని ఇచ్చిన హామీ ఎటు పోయిందని ప్రశ్నించారు. అదానితో సెకీ ద్వారా చేసుకున్న ఒప్పందం ద్వారా 25 ఏళ్లలో ప్రజలపై రూ.1.10 లక్షల కోట్ల అదనపు భారం పడుతుందని, తక్షణం ఉపసంహరించు కోవాలని కోరారు. గతంలో కూడా చంద్రబాబు విద్యుత్ సంస్కరణతోనే అధికారాన్ని కోల్పోయిన విషయం మరచిపోవద్దని గుర్తు చేశారు. అధికారం కోసం చెప్పే మాటలు అధికారం వచ్చిన తర్వాత నిలబెట్టుకోలేని పరిస్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉందన్నారు. ఇప్పటికైనా ప్రజలపై భారాలు వేయకుండా మానుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవరా, పట్టణ కార్యదర్శి ఇ.సికిందర్, నాయకులు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు

చిన్నపిల్లల తప్పిదంతోనే బుద్ధుడి తల విరిగింది

- ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు

మాట్లాడుతున్న ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలోని బుద్ధుడి కొండపై జరిగిన బుద్ధుడి విగ్రహ ధ్వంసం ఘటనలో ఇద్దరు మైనర్లను గుర్తించినట్లు ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు వెల్లడించారు. గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదే ప్రాంతానికి చెందిన 8, 9వ తరగతులు చదువుతున్న ఇద్దరు మైనర్లు ఆడుకునేందుకు సైకిల్‌పై బుద్ధుడి కొండపైకి వెళ్లారన్నారు. అక్కడ ఆడుకుంటూ బుద్ధుడి విగ్రహం కింద డబ్బులు ఉంటాయని అనుకుని విగ్రహాన్ని పక్కకు నెట్టారన్నారు. ఈ క్రమంలో విగ్రహం కిందపడడంతో బుద్ధుడి తల విరిగిపోవడంతో వారు అక్కడి నుంచి ఇంటికి వెళ్లి జరిగిన విషయాన్ని తల్లిదండ్రులకు తెలిపారని పేర్కొన్నారు. తమ పిల్లలకు ఏదైనా జరుగుతుందని భావించిన తల్లిదండ్రులు జరిగిన విషయాన్ని గోప్యంగా ఉంచి రోజూ దినపత్రికలు, న్యూస్ ఛానల్‌లో బుద్ధుడి విగ్రహం ధ్వంసం ఘటన వార్తలు రావడంతో పిల్లల తల్లిదండ్రులు భయపడి పోలీసులు ఆశ్రయించి తమ పిల్లలు చేసిన తప్పు ఒప్పులను పోలీసులకు తెలియజేశారని పోలీస్ సిబ్బంది తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ ఘటనలో ఎవరి పాత్ర లేదని ఆయన తేల్చి చెప్పారు. గ్రామ విఆర్ఓ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, స్థానికంగా ఉన్న కొందరు ఈ ఘటనను నిరసిస్తూ ఆందోళన చేస్తున్నారని, విగ్రహం ఉన్న ప్రాంతం ప్రభుత్వ భూమి కావడంతో విఆర్ఓ ఫిర్యాదు మేరకే తాము కేసు నమోదు చేయాల్సి వచ్చిందన్నారు. తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకే కేసు కట్టాలని పోలీసుల పై కొందరు ప్రజా సంఘాలతో కలిసి పోలీసులపై ఒత్తిడి తీసుకురావడంతోపాటు విధుల్లో ఉన్న ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించి పోలీసుస్టేషన్‌కు ఎదురుగా రోడ్డుపై వాహనాలను అడ్డుపెట్టి ఆందోళనకు దిగి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారన్నారు. అనుమతులు లేకుండా ఆందోళన చేయడంతో వారిపైనా కేసు కూడా నమోదు చేశామన్నారు. న్యాయబద్ధంగా ధర్నాలు, ర్యాలీ చేసుకుంటే అభ్యంతరం లేదన్నారు. 9న మదనపల్లిలో నిర్వహించాలనుకునే ర్యాలీకి అనుమతి ఇవ్వలేదని తెలిపారు. బుద్ధయిజం పేరుతో శాంతి భద్రతలకు విగాధం కలిగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తమ పిల్లలు తెలిసో, తెలియకో తప్పు చేశారని, తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తమ పిల్లలను క్షమించాలని బాధిత మైనర్ తల్లిదండ్రులు ఎస్‌పిని, మీడియాను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి వెంకట్రాది, మదనపల్లి డిఎస్‌పి మహేంద్ర, మదనపల్లి సిఐ కళావెంకటరమణ, ఎస్ఐలు ఎస్.అన్వర్, ఎస్.రహీముల్లా పాల్గొన్నారు.

పిల్లల ఆటలో బుద్ధుడి తల విరిగిందంటే నమ్మేదెలా.?

మదనపల్లె అర్బన్: బుద్ధుడి తల నరికిన ఘటనలో విచారణ పేరుతో 20 రోజులకుపైగా హడావిడి చేసిన ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు ఎట్టకేలకు పిల్లల ఆటలో బుద్ధుడి తల విరిగిందని మీడియా సమావేశంలో ప్రకటించి చేతులు దులుపుకోవాలని చూస్తున్నారని భారతీయ అంబేద్కర్ సేన (బాస్) నేత పిటిఎం శివప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వంద కిలోలకుపైగా బరువు ఉన్న విగ్రహాన్ని 13-14 ఏళ్ల వయసున్న ఇద్దరు పిల్లలు ఆడే ఆటలో ధ్వంసమైందని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బుద్ధుడి విగ్రహం ధ్వంసం చేసిన నిందితుల్ని గుర్తించామంటూ ఎస్‌పి పేర్కొనడంపై అసహనం వ్యక్తం చేశారు. మదనపల్లె పోలీసులు ఎస్‌పికి కట్టుకథలు చెప్పి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఎస్‌పి కుల దురహంకారాన్ని పక్కనపెట్టి, నేరుగా బుద్ధునికొండను సందర్శించి, తల నరకబడిన బుద్ధుడి విగ్రహాన్ని పరిశీలించి ఉంటే, పిల్లలు చేశారని చెప్పే ఇలాంటి ప్రకటన చేసేవారు కాదన్నారు. ఎస్‌పి బుద్ధునికొండను సందర్శించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సీరియస్‌గా విచారణ చేస్తే అసలు విషయాలు తెలుస్తాయని సూచించారు. ఎవరో ఒకర్ని బలిపశువును చేసి కేసుకు ముగింపుపలుకుదామనుకుంటే, చూస్తూ ఊరుకునేది లేదన్నారు.

విద్యార్థికి మెమోంటో ఇస్తున్న డైరెక్టర్ రామలింగారెడ్డి

రాష్ట్ర స్థాయి క్రీడలకు 'ఆదిత్య' విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-మదనపల్లె: అదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ విభాగంలోని రెండవ సంవత్సరం విద్యార్థి జి.ప్రసాంత్ అండర్-19 రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టీమ్‌కు ఎంపికయ్యాడని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. తమ విద్యార్థి ఈ ఘనత సాధించడం పట్ల కళాశాల చైర్మన్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎం.నాగమల్లారెడ్డి అభినందించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని అతనికి ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.రాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడా రంగంలో ఇటువంటి ప్రతిభావంతులైన విద్యార్థులు ఉన్నందుకు గర్వంగా ఉందని డీన్ అఫ్ అకాడమిక్స్ డాక్టర్ వి.వి.ఎన్.భాస్కర్, ఫిసికల్ డైరెక్టర్స్ బి.మోసెస్ ప్రవీణ్, ఎస్.జభిఉల్లా, ఆర్.సురేంద్ర బాబు తెలిపారు.

వేగవంతంగా అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-బి.కొత్తకోట: మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సబ్ కలెక్టర్ మేఘస్వరూప్ అధికారులను ఆదేశించారు. గురువారం తహశీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని విఆర్ఒతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదిక అర్జీలు రైతులు, ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.అభివృద్ధి పనులను వాయిదా వేయకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహ శీల్దార్ బాబాజాన్, ఆర్ఐ వీరాంజనేయులు, భూసర్వే డిటి బాలాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్

నిధుల దుర్వినియోగంలో డిప్యూటీ ఎంపిడిఒ సస్పెన్షన్

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలోని పలు గ్రామాల్లో నిధుల దుర్వినియోగంలో వీరబల్లి డిప్యూటీ ఎంపిడిఒ రామచంద్రారెడ్డిని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సస్పెండ్ చేశారు. మండలంలో సానిపాయి, తాటిగుంటపల్లి గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ నిధులు భారీగా దుర్వినియోగం కావడం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు రామచంద్రారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామ పంచాయతీలలో నిధుల దుర్వినియోగాన్ని పర్యవేక్షించడంలో ఆయన విఫలమయ్యారు. వంగిమళ్ళ గ్రామ పంచాయతీలో ప్రత్యేక అధికారిగా ఉంటూ పంచాయతీ కార్యదర్శులకు తెలియకుండా వారి డిజిటల్ కీలను ఉపయోగించి ప్రభుత్వ నిధులు స్వయంగా డ్రా చేసినట్లు విచారణలో తేలిసింది. ఆయనపై తక్షణమే సస్పెన్షన్ వేటు వేస్తున్నట్లు డిపిఒ రాధమ్మ, ఎంపిడిఒ జవహర్ బాబు పేర్కొన్నారు.

27న అండర్-23 మహిళల క్రికెట్ జట్టు ఎంపికలు

ప్రజాశక్తి - కడప

ఈనెల 27న ఉదయం 7:30 గంటలకు కడపలోని వై.ఎస్. రాజారెడ్డి ఎసిఎ స్టేడియం క్రికెట్ నెట్స్‌లో సీనియర్స్, అండర్ - 23 మహిళా క్రికెట్ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఏ. రెడ్డి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు ఎంపికల్లో పాల్గొనాలని కోరారు. ఎంపికలకు హాజరయ్యే వారు తమతోపాటు ఆధార్ కార్డు కాపీ, బర్త్ సర్టిఫికెట్(ఫారం 5), పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఒరిజినల్‌తో పాటు ఒక సెట్టు జిరాక్స్‌తో పాటు తమ కిట్ బ్యాగులు కూడా తీసుకురావాల్సిందిగా కోరారు. జిల్లా క్రికెట్ జట్టు ఎంపికల్లో పాల్గొని అండర్ - 23 మహిళా క్రీడాకారులు 2002 సంవత్సరం సెప్టెంబర్ 1వ తేదీ తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు.

కడిగిన ముత్యంలా బయటికొస్తారు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మద్యం కేసులో అక్రమంగా అరెస్టైన రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మదనపల్లె నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ అన్నారు. గురువారం నిర్వహించిన తొగటవీర క్షత్రియులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తదాతలను అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం పాల్గొని ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి నాయకులపై జరుగుతున్న అక్రమ అరెస్టులు చెల్లవని తెలిపారు. త్వరలో మంచి రోజులు వస్తాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజ, నాయకులు శీలం రమేష్, దండు రామాం జులు, అనంత మునిశేఖర్, కౌన్సిలర్లు ఎస్.వి.రమణ, రామిశెట్టి శివయ్య, పాల్ చంద్రశేఖర్, ఈశ్వర్ నాయక్, కొత్తపల్లి మహేష్ బాబు, కో-ఆప్షన్ మెంబర్ శారద పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థుల నుంచి జాతీయ ప్రీ మెట్రిక్ (9,10 తరగతులు) పోస్ట్ మెట్రిక్ (ఇంటర్ మీడియట్, ఆ పై చదువులు) చదివే విద్యార్థుల నుంచి ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారని విభిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ ఆర్.వి.కృష్ణ కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు https://scholarships.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రీ మెట్రిక్ దరఖాస్తుకు ఆగస్టు 31 వరకు, పోస్ట్ మెట్రిక్ దరఖాస్తుకు అక్టోబర్ 31 వరకు అవకాశం ఉందని పేర్కొన్నారు. జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఎల్‌పిఎం భూములను పరిశీలిస్తున్న జెసి ఆదర్శ రాజేంద్రన్

ఎల్‌పిఎం భూములను పరిశీలించిన జెసి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని నల్ల గుట్టపల్లి రెవెన్యూ గ్రామంలో జాయింట్‌లో ఉన్న ఎల్‌పిఎంలో ఉన్న భూము లను గురువారం జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్ర పరిశీలించారు. నల్లగుట్టపల్లి రెవెన్యూ గ్రామంలో సుమారు 413 ఎంపిఎంలు సర్వే నెంబర్లు జాయింట్‌గా ఉన్న భూముల గురించి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జెసి రైతులతో మాట్లాడుతూ భూములు పూర్వీకుల నుంచి జాయింట్ గా ఉన్నాయని అందు వల్ల ఎల్‌పి నెంబర్లు మార్చుకోవాలని సూచించారు. అందుకు రైతులు పెద్దల ఆస్తులు అలాగే ఉన్నాయని, కలిసి ఉంటే బాగుంటుందని తాముఅనుకున్నామని జెసితో చెప్పారు. ఇప్పటికైనా సమస్యల బారిన పడకుండా భాగ పరిష్కారాలు చేసుకొని జాయింట్ గా ఉన్న పట్టాలను పరిష్కరించుకుంటే బాగుంటుందని తెలిపారు. రైతులు అందరూ కలిసి మీ జాయింట్‌గా ఉన్న భూములను పరిష్కరించుకుంటే సొంత నెంబర్ ఒకటిగానే ఉంటుందన్నారు. భూముల వద్ద ఎలాంటి గొడవలు రావని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్‌రెడ్డి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల సర్వే వాసుదేవరెడ్డి, గ్రామ సర్వే మౌలాని, విఆర్‌ఓ కవిత, రైతులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి

రోగులకు మెరుగైన వైద్యం అందాలి

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ అన్నారు. గురువారం నిమ్మనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపిడిఒ రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజు లతో కలసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌లను, మందులను, ప్రసూతి వార్డును, వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి నిర్వహణ, ఉద్యోగుల కొరత, మందులు లభ్యత వంటి వాటిపై ఇన్‌ఛార్జి డాక్టర్ చరితను, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ మరింత మెరుగుపడాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను డాక్టర్లు, నర్సులు, సిబ్బంది ఆప్యాయంగా పలకరించాలని సూచించారు. డాక్టర్లు అందుబాటులో ఉంటూ వారికి మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రిలో సిబ్బంది కొరత ఉందని గుర్తించామన్నారు. ఆసుపత్రిలో శుద్ధమైన తాగునీటికి ఆర్‌ఒ ప్లాంట్ అందు బాటులో లేదని ఆర్‌ఒ ప్లాంట్ ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. నిమ్మనపల్లి పిహెచ్‌సిలో ప్రస్తుతానికి డాక్టర్ ప్రత్యూష ఒక్కరే అందుబాటులో ఉన్నారని అన్నారు. ఆసుపత్రిలో ఇంకొక డాక్టర్, ఇద్దరు నర్సులు, ల్యాబ్ అసిస్టెంట్, అటెండర్ల కొరత ఉందని వీరిని నియమించాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచు రెడ్డప్ప, పిహెచ్‌సి వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-వీరబల్లి

ప్రతి పౌరుడికి సమాచార హక్కు చట్టం ఆయుధం లాంటిందని లాంటిదని అగ్రికల్చర్ ఎఒ స్వాతి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని రైతు సేవ కేంద్రంలో మండల రైతు సేవ కేంద్రాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2005 సమాచార హక్కు చట్టం అభ్యర్థనలు స్వీకరించిన వాటిని పరిష్కారం గురించి వివరించారు. గ్రామాల్లో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాలు సిబ్బంది పాల్గొన్నారు.

31న ఆదిత్య కళాశాలలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్, ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఎపి స్టేట్ స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో 31న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు కళాశాల ప్రిన్సిపల్ ఎల్.ప్రసాద్, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ మేళాలో సన్ బిజ్, రామోండ్స్, శ్రీరామ్‌చిట్స్ లైఫ్ ఇన్సూరెన్స్, ఆద్య హెచ్.ఆర్ సొల్యూషన్స్, సిఎంఎస్, రాజసన్, ముకుంద ఫుడ్స్, జంబో టైల్, ఎఫ్‌సిఐ అపోలో, టాటా ఎలక్ట్రానిక్స్,పేటియం, యంగ్ ఇండియా, అమెజాన్, ముత్తూట్ ఫైనాన్స్, స్విగ్గి,హెచ్‌డిబి బ్యాంకుకంపెనీలు పాల్గొంటున్నాయి. .పదవ తరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, ఫార్మసీ, డిగ్రీ చదివిన విద్యార్థులు ఆధార్, రెస్యూమ్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు తీసుకొని జాబ్‌మేళాకు హాజరు కావాలని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ కొరకు : 9966655167 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

దొమ్మరికాలనీలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండల కేంద్రం లక్కిరెడ్డిపల్లెలోని దొమ్మరి కాలనీలో మురుగు నీరు వల్ల జ్వరాలు, అనారోగ్యంతో ఇబ్బందులు కాలనీ వాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ షఫీనాయక్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి జెసిపి ద్వారా మురుగునీరు కాలువను శుభ్రం చేయించారు. మసీదు స్ట్రీట్‌లో కంపచెట్లు దారికి ఇరువైపులా మూసుకుపోయి ఉండటంతో కంపచెట్లను తొలగింపజేశారు. గ్రామపంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లి చేసి దొమ్మర కాలనీలో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అహ్మద్ అలీ, గ్రామపంచాయతీ పారిశుధ్య సిబ్బంది పుష్పరాజ్ పాల్గొన్నారు.

దొమ్మరి కాలనీలో పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న షఫీనాయక్

చెత్త నుంచి సంపదను సృష్టించాలి

- స్పెషల్ ఆఫీసర్ సతీష్‌కుమార్

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

చెత్త నుంచి సంపదను సృష్టించడానికి కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ కుమార్ అన్నారు. గురువారం ఎంపిడిఒ రమేష్‌బాబు, డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో కలసి రెడ్డివారిపల్లె, ముష్టూరులోని సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు పారిశుధ్య కార్మికులు వారి పరిధిలోని ఒక గ్రామానికి వెళ్లి ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలని అన్నారు. సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌కు తరలించి తడి పొడి చెత్తను వేరు చేయాలన్నారు. డంపింగ్ యార్డులో ఎరువును తయారుచేసి రైతులకు విక్రయించి తద్వారా ఆదాయాన్ని పంచాయతీకి సృష్టించాలన్నారు. ప్లాస్టిక్ పదార్థాలను సేకరించి డంపింగ్‌యార్డ్‌కు తరలించి దీని నుంచి సంపదను సమకూర్చాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామాలలో కూడా ప్రజలకు సర్పం చులు, పంచాయతీ కార్యదర్శులు అవగాహన కల్పించాలన్నారు. సంపద తయారీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని, ఎరువు తయారీకి నీటిని పడుతూ శక్తివంతమైన వర్మికంపోస్టును తయారు చేయాల న్నారు. రెడ్డివారిపల్లెలో డంపింగ్ యార్డ్ నిర్వహణ బాగుందని, ముష్టూరులో డంపింగ్ యార్డ్ నిర్వహణ మెరుగు పడాలన్నారు. ప్రతివారం మండల అధికారులు సంపద తయారీ కేంద్రాలను తనిఖీ చేయడం జరుగు తుందని, పంచాయతీ కార్యదర్శులు నిత్యం వీటిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. చెత్త సేకరణ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజల ఆరోగ్యం కూడా మెరుగ్గా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నూతన కాలవ రెడ్డమ్మ నరేంద్ర రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు గాయత్రి, రాజశేఖర్ నాయక్, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. **కలకడ:** చెత్తతో సంపద తయారు చేయు కేంద్రాన్ని ఎంపిడిఒ భానుప్రసాద్ పరిశీలించారు. మండల కే చెత్తతో సంపద తయారు చేయు కేంద్రం వద్ద ఉన్న పూల మొక్కలు, పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కలకడ పురవీధుల్లో ఉన్న చెత్తను సేకరించి పొడి, తడి చెత్తను వేరు చేసి, ఆ చెత్తల సహాయంతో సంపదలు తయారుచేసి మొక్కలకు వేసినచో తద్వారా మొక్కలు ఏపుగా పెరిగి, మంచి దిగుబడులు వచ్చేందుకు అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నందిని, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

కలకడ : చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్నఎంపిడిఒ

ప్రజలను మోసం చేసే నైజం బాబుది : 'కొరముట్ల'

పుల్లంపేట : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

ప్రజాశక్తి-పుల్లంపేట

ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి మోసం చేసే నైజం సిఎం చంద్రబాబుదని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఓబులవారిపల్లి మండల పరిధిలోని కొర్లకుంట గ్రామంలో గురువారం రాజంపేట పార్లమెంటు వైసిపి పరిశీలకులు, కడప మేయర్ సురేష్‌బాబు అధ్యక్షతన బాబుష్యూరిటీ-మోసం గ్యారెంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోపై విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, రైల్వే కోడూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా గెలిచిన ప్రతిసారి అబద్ధపు హామీలతో అధికార పీఠం ఎక్కి రాష్ట్ర ప్రజలను మోసం చేయడం అతనికి వెన్నతో పెట్టిన విద్య అని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వైసిపి నాయకులు, కార్య కర్తలు అందరూ కలిసి గత ఎన్నికల్లో అబద్ధపు హామీలతో గద్దెక్కిన చంద్రబాబు 13 నెలల కాలంగా ప్రజలకు ఎంత మోసం చేశారో క్యూ ఆర్ కోడ్‌ను ప్రజల దగ్గర స్కాన్ చేసి చంద్రబాబు ప్రజలను ఎంత మోసం తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పుల్లంపేట ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి, చిట్వేలి మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులరెడ్డి, రైల్వే కోడూరు కన్వీనర్ రామిరెడ్డి ధ్వజారెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, సర్పంచులు ఈశ్వరయ్య, రఫీ, నాయకలు కార్యకర్తలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు:** రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం లేదని వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. వైసిపి కార్యాలయంలో మండల కన్వీనర్, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో రికాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అమర్నాథ్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కడప మేయర్ సురేష్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వైసిపి కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లి క్యూఆర్ కోడ్‌ను వారితో స్కాన్ చేయిస్తే చంద్రబాబు ప్రజలను ఎంత మోసం చేశాడో, ఎలా మభ్యపెడుతున్నాడు ప్రజలకు అర్థమవు తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అన్వర్‌బాషా, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వై.శివారెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, సర్పంచ్ శివయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **చిట్వేలి:** ప్రభుత్వం చెప్పిన మేనిఫెస్టోను అమలు చేయకపోగా ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టారని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. కార్యకర్తలతో ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అనేక హామీలు చెప్పి మోసం చేసిన కూటమి ప్రభుత్వంపై రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో, బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీటీ వాటిపై కార్యకర్తలు, నాయకులు కలిసి ప్రజల్లో వివరించాలన్నారు. అనంతరం రీకాలింగ్ చంద్రబాబు పోస్టర్ విడుదల చేశారు. పుల్లంపేట ఎంపిపి ముద్దా బాబుల్ రెడ్డి, ఎల్‌వి. మోహన్ రెడ్డి, చెవ్వు శ్రీనివాసరెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, ధ్వజారెడ్డి, ఎంపిపి చంద్ర, వైస్ ఎంపిపి సుబ్రహ్మణ్యం రెడ్డి, శివారెడ్డి, కృష్ణ రెడ్డి, కనకరాజు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనకే పి4 గ్రామసభలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన పి4 పై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ పుల్లారెడ్డి, ఎంపిడిఒ జయశ్రీ, మండల ప్రత్యేక అధికారి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్ట డుగు వర్గంలోని నిరుపేద కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చి బంగారు కుటుం బాలుగా తీర్చిదిద్దడమే పి4 కార్యక్రమం లక్ష్యమని, బంగారు కుటుంబాలను మార్గదర్శితో సమన్వయం చేయాలన్నారు. కుటుంబంలోని పేదరికం నిర్మూలించడానికి ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే బంగారు కుటుంబాలు ఎంపిక చేసామని ఎంపికైన జాబి తాలను ఆయా గ్రామ సచివాలయంటలో ప్రదర్శించాలని తెలిపారు. గ్రామ సభలను నిర్వహించి ఆ జాబి తాలో అభ్యంతరాలను స్వీకరించాలని ఆదేశించారు. గ్రామసభలు మొక్కుబడిగా నిర్వహించరాదని ప్రజల మధ్యలో నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ విషయమై ముందుగా గ్రామంలో చాటింపు వేయించి, ఇంటిం టికి తెలపాలనిపేర్కొన్నారు. వచ్చిన అభ్యంతరాలపై సమగ్రంగా రీ సర్వే చేపట్టి తుది నిర్ణయం తీసుకో వాలని తెలిపారు. తొలగించవలసిన బంగారు కుటుంబాలతో పాటు కొత్తగా నమోదైన కుటుంబాల జాబి తాలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇఇపిఆర్‌డి ముత్తయ్య, ఎలక్ట్రికల్ జెఇ, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ దినేష్, కూటమి నాయకులు పసుపులేటి సుబ్బయ్య, డ్వాక్రా సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** పి4 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు అందరూ కృషి చేయాలని ఎంపిడిఒ థామస్ కోరారు. గురువారం మండలంలో 133 నిరుపేద కుటుంబాలను గుర్తించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో తహశీల్దార్ శ్రీనివాసులు,ఎంఇఒ త్యాగరాజు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు

తంబళ్లపల్లి : మాట్లాడుతున్న ఎంపిడిఒ థామస్

విద్యార్థులకు భోజనాన్ని వడ్డిస్తున్న ఎంపిడిఒ భాను ప్రసాద్

నాణ్యమైన భోజనాన్ని అందించాలి : ఎంపిడిఒ

ప్రజాశక్తి-కలకడ :మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ గరుడ ప్పగారిపల్లిలో ఉన్న ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలను గురువారం ఎంపిడిఒ భానుప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో 319 విద్యార్థులకు గాను 308 మంది విద్యార్థులు హాజరులో ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులకు పడకగదులు, తరగతి గదులు అవే ఉండడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన బూట్లు సరిపోకపోవడంతో రీప్లేస్మెంట్ చేయడం జరిగినప్పటికీ ఇంతవరకు విద్యార్థులకు బూట్లు అందడం లేదని, వాటిని సరిచేయాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ మంచి ప్రవర్తన కలిగి, క్రమ శిక్షణతో విద్యను అభ్యసించాలని సూచించారు. స్టూడెంట్ కిట్ అందిందా లేద అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల, విద్యార్థుల, హాజరు పరిశీలించి, రికార్డులను తనిఖీలు చేసినట్లు తెలిపారు. పాఠశాల సిబ్బంది సమయపాలన పాటించి, విధులకు హాజరుకావాలని పేర్కొన్నారున మెనూ ప్రకారం వడ్డించిన ఉప్మా ను విద్యార్థులతో కలిసి భోంచేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆయేషా, పంచాయతీ కార్యదర్శి నందిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురుషులు, మహిలలకు ఈనెల 27న ఆదివారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ స్థలంలో జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తామని ఫౌండేషన్ కార్యదర్శి అహ్మర్ బాషా తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అండర్-18 విభాగంలో, అండర్-20 విభాగంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. 100 మీ, 200 మీ, 400 మీ, 1000 మీ, లాంగ్ జంప్, హై జంప్, షార్ట్ పుట్ డిస్క్ త్రో క్రీడలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చు అన్నారు. ప్రతిభ కనబరచిన వారిని ఆగస్టు నెల 9, 10, 11 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో నిర్వహించే జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు ఎంపిక అవుతారన్నారు. ఇందులో 16ఏళ్లు నిండిన వారు మాత్రమే పాల్గొనవలసి ఉంటుందన్నారు. ఆధార్ కార్డు లేదా బర్త్ సర్టిఫికెట్ గానీ నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందన్నారు. విజేతలకు ప్రశంసపత్రం అందజేస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు 99496 86586ను సంప్రదించాలన్నారు.

మహిళల రక్షణ కోసమే శక్తి యాప్

ప్రజాశక్తి - ఖాజీపేట

ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను ప్రవేశాఎట్టిందని, అత్యవసర సమయాల్లో 112, 118, 1098, 1930 ఉచిత నెంబర్లకు ఫోన్ చేసి సేవలను పొందవచ్చునని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఇదురు బాషా పేర్కొన్నారు. గురువారం ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల విద్యార్థులకు శక్తి యాప్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. మహిళలపై దాడులు, ఈవ్ టీజింగ్ వంటి ఇబ్బందులకు గురైతే వెంటనే 112 సమాచారం ఇవ్వాలని సూచించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెట్ల మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

పొంచి ఉన్న ప్రమాదం

- పాఠశాల ఆవరణంలో చెట్ల కొమ్మలతో కలిసిపోయిన విద్యుత్ తీగలు

- ఆందోళన చెందుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-గాలివీడు

మండల కేంద్రం గాలివీడులోని స్థానిక పెద్దూరుకస్పాలో ఉన్న ఉర్దూ ప్రాథ మిక పాఠశాల ఆవణంలో ఉన్న రెండు చెట్ల కొమ్మలు పెరిగి విద్యుత్ తీగల కు తాకు తున్నాయి. పాఠశాలలో ముగ్గురు ఉపా ధ్యాయులు, నలభైమంది విద్యార్థులు ఉన్నారు. చెట్టు కొమ్మలలో విద్యుత్ తీగలతో అల్లుకు పోవడంతో గాలివాన కురిస్తే విద్యుత్ తీగలు తెగి ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఉపా ధ్యాయులు, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించి, విద్యుత్ తీగల ఎత్తు ను పెంచి ప్రమాదం జరగకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మొక్కలు నాటుతున్న వాకర్స్ సభ్యులు

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

ప్రజాశక్తి-నందలూరు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని వాకర్స్ ఇంటర్నేషనల్ క్యాబినెట్ డైరెక్టర్ ఎస్ఐ రామ్మోహన్ పేర్కొన్నారు. గురువారం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అరవపల్లి జిల్లా పరిషత్ మైదానంలో హరిత గ్రామ సాధన ప్రక్రియలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్ఐ మన్నెం రామమోహన్ మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంచే క్రమంలో వృక్షో రక్షతి రక్షితః అన్న సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని హరిత గ్రామమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి రక్షించాలన్నారు. జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో గతంలో కూడా మొక్కలు నాటి సంరక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటనారాయణ, మోడపోతుల రాము, గంధం గంగాధర్, గురు ప్రసాద్, మంటి మారయ్య, జంగం శెట్టి హరి, గంగనపల్లి శ్రీనివాసులు, జంగం శెట్టి చంద్ర, సుబ్బారెడ్డి,హేమంత్, పాల్గొన్నారు.

బాధితులకు సిఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

సిఎం సహాయనిధి పేదప్రజలకు వరమని ఎమ్మెల్యే షాజహాన్ తెలిపారు. మండలంలోని నక్కలదిన్నె, ప్రశాంత్ నగర్, కోళ్లబైలు, వెంకటేశ్వరపురం, వైఎస్ఆర్ జగన్ కాలనీ, అమ్మచెరువు మిట్ట, బికేపల్లి, టిడ్కో అపార్ట్‌మెంట్లు ఎస్టేట్ పద్మావతి నగర్, రెడ్డెప్ప నాయుడు కాలనీ తదితర ప్రాంతాల్లో 11 మంది బాధితులకు రూ. 12 లక్షలు విలువైన సిఎం సహాయనిధి చెక్కులను గురువారం ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని ఆదు కోవాలనే ఆలోచనతో సిఎం చంద్రబాబు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతోందని వెల్లడించారు. కార్యక్రమంలో టిడిపి క్రిస్టియన్ మైనార్టీ నాయకులు బోనాసి జాన్‌బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

- పరామర్శించిన ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి- కలకడ : మండలంలోని కె దొడ్డిపల్లి పంచాయతీ దొడ్డిపల్లికి చెందిన మద్దిపట్ల భాస్కర్ నాయుడు (38)బెంగళూరులో ఒక ప్రయివేట్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నట్లు బంధువులు తెలిపారు.ఈ మధ్యకాలంలో అతని ఆరోగ్యం సరిలేనందున బుధవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డి కె.దొడ్డిపల్లికి మృతదేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ క్లస్టర్ ఇన్‌ఛార్జిబరకం శ్రీనివాసులురెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు తారకేశ్వర, కలికిరి మార్కెటింగ్ యాడ్ డైరెక్టర్ ముబారక్ అలీ, కలకడ యూనిట్ ఇన్‌ఛార్జి వై.జిలానీబాషా, బూత్ ఇన్‌ఛార్జిలు జాఫర్ హుస్సేన్ ,ఖాజా హుస్సేన్ రెడ్డప్ప నాయుడు పాల్గొన్నారు.

రేపు ములకలచెరువు మండల సమావేశం

ప్రజాశక్తి-ములకలచెరువు

మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి అధ్యక్షతన ఎంపిడిఒ కార్యాలయంలో శనివారం జరుగుతుందని ఎంపిడిఒ హరినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశంలో మండలంలోని ప్రధాన సమస్యలు, తాగునీరు, పారిశుధ్యం వ్యవసాయం, నీటిపారుదల, హౌసింగ్, ఉపాధి హామీ, ఐకెపి, ఐసిడిఎస్‌తో పాటు మండలంలోని సమస్యల పరిష్కారానికి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

డ్రగ్స్ వినియోగం మానవాళికి పెను ప్రమాదం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మత్తు పదార్థాల వాడకం మానవాళి మనుగడకి పెను ప్రమాదమని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణపై గురువారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్షతన అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రజా జీవన శైలిలో ఎన్నో మార్పులు చేరువయ్యాయని, అందులో మంచి కంటే చెడు ప్రభావం ఎక్కువ అవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని ఎక్కడికక్కడ అరికట్టాలంటే ప్రజా సహకారం తప్పనిసరి అన్నారు. ప్రజల సహకారంతో మత్తు పదార్థాలు నివారణ సులువు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సిఐ చెన్నారెడ్డి, డాక్టర్ శరణ్య, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆవిష్కరించారు. ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణ చర్యల్లో ప్రతి ఒక్కరూ. భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, అనిత ఈగల్ క్లబ్ కో-ఆర్డినేటర్లు అనిత, శీలా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేరు మార్పు

షేక్ నఫేజ్ అను నేను నా పేరు మార్చుకుంటున్నాను. తండ్రి షేక్ జిలాని, ఇంటి నెంబర్ 4/314, రాజులకాలనీ, చెన్నముక్కపల్లె గ్రామం, రాయచోటి మండలం, అన్నమయ్య జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో నివాసం ఉంటున్నాను. నేను ఇప్పటి వరకు షేక్ నఫేజ్ గా వాడుకలో ఉన్న నా పేరును షేక్ నఫీసాగా మార్చుకున్నాను.ఇక నుండి నా పేరు షేక్ నఫీసా గమనించగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

అన్నమయ్య జిల్లా నందలూరు మండలం నాగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ, డోర్ నెంబర్ 8/85లో నివాసం ఉంటున్న మోచర్ల రెడ్డి నరేంద్ర కి చెందిన పాస్ పోర్ట్ 22-7-2025 వ తేదీ న నందలూరు నుండి రాజంపేటకు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో నాకు చెందిన ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెంబర్ **P1096791** పోయినది. ఎవరికైనా దొరికినచో పై చిరునామాకు గాని **7730049874** మొబైల్ నెంబర్ కు గాని తెలుపగలరు.

CHANGE OF NAME

I, SHAIK NAFEZ (old name), D/o SHAIK JEELANI, residing at D.No. 4/314, Rajula Colony, Rayachoty Mandal, Annamayya District, AP. 516269. I changed my name to SHAIK NAFEESA, D/O SHAIK JEELANI. Henceforth, I will be known as **SHAIK NAFEESA.**

మహిళా రైతుకు పాముకాటు : పరిస్థితి విషమం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పొలం పనులు చేస్తుండగా పాము కాటేయడంతో మహిళా రైతు పరిస్థితి విషమించింది. గురువారం సాయంత్రం నిమ్మనపల్లె మండలంలో జరిగిన ఘటనపై బాధితురాలి కుటుంబీకుల కథనం మేరకు.. నిమ్మనపల్లె మండలం, బాలినాయునిపల్లె పంచాయితీ, కత్తిరోపల్లె గ్రామం, గొల్లపల్లికి చెందిన పాలేటి భార్య మహిళా రైతు మంగమ్మ గ్రామ సమీపంలోని ఎర్రచెరువు దగ్గర ఉన్న తన వ్యవసాయ పొలంలో పనులు చేసుకుంటోంది. వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా చెట్ల పొదల్లో ఉన్న పాము కాలుపై కాటేసింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాధితురాలని గమనించిన కుటుంబీకులు, మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం ఆమె పరిస్థితి విషమింగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.